# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 18-03-2025** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. దేశ ప్రజలందరి సమిష్టి కృషితో మహా కుంభమేళా విజయవంతమైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.
2. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఆర్‌డిఏ సహా పలు శాఖలపై ఈ మధ్యాహ్నం సమీక్ష నిర్వహించనున్నారు.
3. మహిళల తరహాలో పురుషులకు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని పురపాలకశాఖమంత్రి పి.నారాయణ వెల్లడించారు.
4. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా ఎన్‌సిసి ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖమంత్రి నారా లోకేష్ తెలిపారు.
5. ఉద్యాన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుందని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

==========================

దేశ ప్రజలందరి సమిష్టి కృషితో మహా కుంభమేళా విజయవంతమైందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. లోకసభ సమావేశాల్లో భాగంగా ఈరోజు ఆయన కుంభమేళా అంశంపై ప్రసంగించారు. దేశ ఐక్యతకు, వైవిధ్యానికి కుంభమేళా చిహ్నంగా నిలిచిందన్నారు. భారతీయులు దేశ సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తారని మరోసారి నిరూపణ అయినదని ప్రధానమంత్రి తెలియజేస్తూ..

..వాయిస్...35 సెకన్లు

-------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు పలు శాఖలపై సమీక్ష నిర్వహించనున్నారు. అమరావతిలోన్ రాష్ట్ర సచివాలయంలో ఈ మధ్యాహ్నం రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ– సీఆర్డీఏపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. అనంతరం గనుల శాఖపై సమీక్ష నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. కాగా ఈరోజు సాయంత్రం ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లనున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా రేపు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అలాగే గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్‌తో సమావేశమవుతారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

-------------------------

మహిళల తరహాలో పురుషులకు స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని పురపాలకశాఖమంత్రి పి.నారాయణ తెలిపారు. శాసన సభ సమావేశాల్లో భాగంగా ఈరోజు ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం నగరాలలో పురుషలకు ఈ సంఘాలున్నాయన్నారు. ఇప్పటివరకు ఈ రెండు నగరాల్లో కలిపి 8 వందల 18 స్వయం సహాయక సంఘాలు ఏర్పాటయ్యాయని మంత్రి తెలియజేస్తూ...

..వాయిస్.. 30 సెకన్లు

----------------------------

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద పుస్తకాల పంపిణీకి సమగ్ర శిక్షా అభియాన్ ఆదేశాలు జారీచేసింది. 2025-26 విద్యా సంవత్సరానికిగానూ ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, వొకేషనల్ పుస్తకాలు, పోటీపరీక్షలకు సంబంధించిన సమాచారం మొదలైన పుస్తకాలు అందించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది.

----------------------------

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్‌తో పాటు నేషనల్ క్యాడెట్ కోర్-ఎన్‌సిసి ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖమంత్రి నారా లోకేష్ తెలిపారు. శాసన సభ సమావేశాల్లో భాగంగా ఈరోజు ఆయన మాట్లాడుతూ..

..వాయిస్.. 24 సెకన్లు

----------------------------

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్ ఏపీఫెడ్, భారత జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య -నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో శనగల కొనుగోలు కేంద్రాలను ఈరోజు నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. శనగల కొనుగోళ్లకు జిల్లాలో ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో 12 ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘాలు, 30 రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. శనగల పంటకు క్వింటాకు 5 వేల 650 రూపాయల మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. రైతులు తమకు కేటాయించిన తేదీ ప్రకారం కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చి తమ పంటను విక్రయించుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

----------------------------

ఉద్యాన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుందని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు. శాసన సభ సమావేశాల్లో భాగంగా ఈరోజు ఆయన మాట్లాడుతూ..

..వాయిస్.. 36 సెకన్లు

----------------------------

ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం కింద తిరుపతి జిల్లాలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి రమణయ్య తెలిపారు. తిరుపతిజిల్లా శ్రీకాళహస్తిలోని గృహనిర్మాణ సంస్థ కార్యాలయంలో ఆయన ఈరోజు ఆయన మాట్లాడుతూ, పిఎంఎవై పథకం కింద 18 వేల

263 మంది  ధరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. లబ్ధిదారులందరికీ రాయితీ  కింద రుణాలను అందజేస్తున్నామని చెప్పారు. ధరఖాస్తు చేసుకున్న వారిలో మొదటి దశకు సంబంధించి ఇళ్ళ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.

---------------------------

పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు వచ్చే నెల 1వ తేదీ వరకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అనంతపురం జిల్లా ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి సుమంత్ తెలిపారు.  పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వారి హాల్ టికెట్లను చూపించి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. జిల్లాలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు సర్వీసు బస్సుల్లో కల్పించడం జరిగిందని,  విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

---------------------------

నెల్లూరులోని కొత్తూరు పీఎం శ్రీ విద్యాలయంలో రానున్న విద్యాసంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైయ్యాయని ప్రధానోపాధ్యాయులు శంకరయ్య తెలిపారు. నెల్లూరులో ఈరోజు ఆయన మాట్లాడుతూ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ నిర్ధేశించిన విధివిదానాల మేరకు పాఠశాల ప్రవేశాలను కల్పిస్తున్నామని, ఒక్కో తరగతికి 80 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, అనుబంధ సంస్థల ఉధ్యోగులకు సంబంధించి మొదటి నాలుగు కేటగిరిలో అడ్మిషన్లు కొనసాగుతాయన్నారు.  ఆన్‌లైన్ లోనూ  దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, కేంద్రీయ విద్యాలయంలోనూ ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణను ప్రారంభించినట్లు  తెలిపారు.

---------------------------

సేంద్రీయ సాగు విధానంలో రైతులందరూ పంటలను సాగు చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు కోరారు. ప్రకృతి వ్యవసాయ తోటల పెంపకంపై రూపొందించిన పుస్తకాన్ని నరసరావుపేటలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో  ఆయన ఆవిష్కరించారు. అనంతరం  కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంటల్లో రసాయనాల వాడకం వల్ల  ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు. సేంద్రియ వ్యవసాయంతోనూ  లాభాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే “మన్ కీ బాత్” మనసులోని మాట కార్యక్రమం 120వ సంచిక ఈ నెల 30వ తేది ఆదివారం ప్రసారం అవుతుంది.“మన్ కీ బాత్” కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు, అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 28వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

======================